తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నారరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

24 మార్చి 2025

సంపుటి : 269

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## రాయల్స్‌పై సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ

- 286 కొట్టగా..ఉప్పల్ హోరెత్తగా!
- అజేయ సెంచరీతో చెలరేగిన ఇషాన్ కిషన్
- దంచికొట్టిన ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్
- ఇషాన్ శతకగర్జన..

సన్‌రైజర్స్ ఖాతాలో భారీ విజయం

హైదరాబాద్ తరంగాలు

ఐండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయంతో ఆరంభించింది. సొంత మైదానంలో చెలరేగి ఆడిన ఆరెంజ్ ఆర్మీ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను మట్టికరిపించింది. యువకెరటం ఇషాన్

-మిగతా 2 లో




## గాజాలో ఆగని మృత్యుఘోష..

- 50వేలు దాటిన మరణాలు
- కాల్పుల విరమణ తర్వాత ఇజ్రాయిల్ బరితెగింపు

గాజా తరంగాలు

ఇజ్రాయిల్–హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్టు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 1.13లక్షల మంది గాయపడినట్టు తెలిపింది. అయితే గాజాలో మరణాల సంఖ్య కన్నా..అనధికారికంగా భారీగా

-మిగతా 2 లో



## వాళ్లు బ్రిటిష్‌వాళ్ల కంటే దారుణం

బీజేపీ ఇచ్చిన హామీలు ఎక్కడ..?

ఆప్ అధినేత కేజ్రీవాల్

న్యూఢిల్లీ తరంగాలు

ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ బీజేపీపై మరోసారి విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్, సంఘ సంస్కర్త అంబేద్కర్ వారసత్వాన్ని కాషాయపార్టీ విస్మరిస్తోందని మండిపడ్డారు. వారి తీరు బ్రిటిష్ వాళ్ల కంటే దారుణంగా ఉందన్నారు. 'ఏక్ షామ్ షహీదోంకే నామ్' పేరుతో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కేజ్రీవాల్.. తమ పార్టీ మాత్రం భగత్‌సింగ్,

-మిగతా 2 లో



## డీలిమిటేషన్‌పై నిర్ణయం తీసుకోలేదు

- 2026 జనగణన అనంతరమే కమిటీ ఏర్పాటు
- ఆ తర్వాతే విధివిధానాలు రూపొందిస్తాం
- తమిళనాడు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు డీఎంకే కుట్ర
- కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్‌తరంగాలు

డీ లిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెన్నైలో శనివారం జరిగిన డీ

-మిగతా 2 లో



## రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే ముప్పే

- కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు
- 'జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్'లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్
- జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే..
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్ తరంగాలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్

-మిగతా 2 లో

## మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం




హైదరాబాద్ తరంగాలు

తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. దాదాపు నెల రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిందన్న సమాచారంతో సరిహద్దులో నిఘా పెట్టి తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. తాజాగా నల్గొండ జిల్లాలో కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ శివారులోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి కోళ్ల ఫామ్‌లో సుమారు రెండు లక్షల

-మిగతా 2 లో



## ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..


సహాయక చర్యల్లో పురోగతి

హైదరాబాద్ తరంగాలు

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.లెక్టర్ మాట్లాడుతూ డీ–1, డీ–2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి–వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి

-మిగతా 2 లో

## కేసీఆర్ హయాంలోనే రైతులకు భరోసా



- ఇప్పుడు రాష్ట్రమంతటా కష్టాలే
- ఏ ఊరికెళ్లినా.. ఏ వాడకెళ్లినా.. గోసపడుతున్నది రైతులే
- రాష్ట్రంలో కాంగ్రెస్‌ను, కేంద్రంలో బీజేపీని మరింత ఎండగట్టాలి
- పార్టీ రజతోత్సవాల తర్వాత తిరుగుబాటుకు సిద్ధమవ్వాలి : కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్ తరంగాలు

'కేసీఆర్ ఉన్నప్పుడే రాష్ట్రం బాగుండేదని, రైతులకు భరోసా ఉండేదని, ఇప్పుడు ఏ జిల్లాకెళ్లినా.. ఏ ఊరికెళ్లినా.. ఏ వాడకెళ్లినా.. కదిలించిన ప్రతిరైతూ 'కేసీఆర్ ఉంటేనే మాకు భరోసా' అని అంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కే.తారకరామారావు (కేటీఆర్) అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌ను, కేంద్రంలోని బీజేపీని మరింత ఎండగట్టేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వీ కన్వెన్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యకర్తలతో ఆదివారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

-మిగతా 2 లో

# డీలిమిటేషన్‌పై నిర్ణయం తీసుకోలేదు

(మొదటి తరువాయి)

లిమిటేషన్ సదస్సుపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 జనగణన తర్వాత పార్లమెంట్‌లో చట్టం చేస్తామనీ, అనంతరమే డీ లిమిటేషన్‌పై కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటైన కమిటీ రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా పౌర సమాజం అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే విధివిధానాలు రూపొందిస్తామని చెప్పారు. ఇదంతా జరగాలంటే ఏడాది నుంచి రెండేండ్ల సమయం పడుతుందని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఇప్పడికిప్పుడే దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం డీ లిమిటేషన్‌పై ఉన్న చట్టాలు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని గుర్తు చేశారు. వారు తెచ్చిన చట్టాలను వారే ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆలోచించాలని కోరారు. ”తమిళనాడులో కుటుంబ, అవినీతి పాలన నడుస్తోంది. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. తండ్రీకొడుకులు అక్కడ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. భాషల పేరు మీద దక్షిణాదికి అన్యాయం చేయాలని బీజేపీ అనుకోవడం లేదు. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు డీలిమిటేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చారు” అని కిషన్‌రెడ్డి విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ”వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో అధికారంలోకి వస్తాం. తమిళనాడులో బీజేపీ మరింత బలపడుతోంది. కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తే తామే అధికారంలోకి వస్తాం. అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోంది” అని కిషన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. చెన్నై సమావేశానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వారి చీకటి ఒప్పందానికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో ఇవే రాజకీయ పార్టీలు రాజ్యాంగం మారుస్తారని ప్రచారం చేశారనీ, ఏది జరిగినా ఏ ప్రాంతానికి అన్యాయం జరగదని స్పష్టం చేశారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే ముప్పే

(మొదటి తరువాయి)

అన్నారు. రాష్ట్రంలో త్వరలో మరో 24 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ‘జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పెద్ద సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉందన్నారు. వాటిలో ఆశావాహులందరికీ పార్టీ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించే వారు ఇప్పటి నుంచే సీరియస్‌గా పార్టీ కోసం పని చేయాలని, నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలుపించుకోవాలని తెలిపారు. తెలంగాణలో ఒక్క సీటు తగ్గినా.. ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీజేపీ స్వతంత్ర సమరయోధులను అవమానపరిచిందని, మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మహాత్మాగాంధీ, నెహ్రూ వంటి మహానీయుల గొప్పతనాన్ని మరిపించే విధంగా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని, మతవాద శక్తుల నుంచి దేశాన్ని



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇందుకు ‘జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్’ పేరుతో గ్రామాల్లో పర్యటించి, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కార్యకర్తలకు సూచించారు. లోక్‌సభ స్థానాలను యథావిధిగా కొనసాగించాలని తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో జరిగిన సమావేశానికి సీఎం సహా తాను కూడా వెళ్లినట్టు గుర్తు చేశారు. జనాభా ప్రతిపాదికను నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు.

**జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలకు మంత్రి మండలిలో ప్రాతినిధ్యం కల్పించకపోవడంతో జిల్లా ప్రజలు నష్టపోవాల్సి వస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపు సహా కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే ఎవరికి చెప్పుకోవాలో తమకు అర్థం కావడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. సామాజిక వర్గాలే అడ్డయితే తాను రాజీనామా చేసి మరొకరిని పోటీలో నిలిపేందుకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. ఇదే అంశంపై జిల్లా ముఖ్య నేతలంతా ఓ తీర్మానం చేసి, పార్టీ అధిష్టానానికి పంపారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే రైతులకు భరోసా

(మొదటి తరువాయి)

సభకు ముందుగా మంకమ్మతోట నుంచి కన్వెన్షన్ హాల్ వరకు బీఆర్ఎస్ నేతలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను చెబుతూనే.. కేంద్రంలోని బీజేపీ హయాంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న అన్యాయాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో ఉన్న స్థిరత్వం లేక, ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రాయితీలు, ఉచిత విద్యుత్తు అందుబాటులో ఉండేవని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయి రైతుల బతుకులు అగమయ్యాయని తెలిపారు. ఉద్యోగులూ ఇదే స్థితిలో ఉన్నారని, 70శాతం వేతనాలు పెంచి, స్పెషల్ ఇంక్రిమెంట్లు ఇచ్చిన కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన పీఆర్సీయే అమలవుతోందని, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి.. జీతం ఎప్పుడు ఇవ్వగలమో తెలియదని చెబుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ 2023లో హైదరాబాద్‌లో సభ పెట్టి.. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారని, ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు చెప్పడం తప్ప, పనిలో నిబద్ధతత లేదన్నా రు. యువత కాంగ్రెస్‌ని నమ్మి ఓటు వేసి మోసపోయిందని స్పష్టం చేశారు.

పార్టీ రజతోత్సవాలతో చరిత్రను వివరించాలి

బీఆర్ఎస్ రజతోత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నామని, గ్రామాగ్రామాన, ప్రతి జిల్లాలో ఉద్యమ చరిత్రను తెలియజేసేలా ఫొటో ఎగ్జిబిషన్లు, డాక్యుమెంటేషన్‌లు, శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబోతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ‘బండి వెనుక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి’ అన్నట్టుగా, ప్రతి కార్యకర్త తన పరిధిలో పార్టీ చరిత్రను ఈ తరం పిల్లలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. ఈ రజతోత్సవాల తర్వాత శ్రేణులంతా తిరుగుబాటుకు సిద్ధం కావాలని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు తమను అణిచివేస్తున్న వారిని ఎవరినీ వదలబోమని అన్నారు. రిటైర్మెంట్ అయినా, సప్త సముద్రాలు దాటినా తీసుకొచ్చి మరీ చట్టం ముందు దోషులుగా నిలబెడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడికౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌కుమార్ సహా పార్టీ సీనియర్‌నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

(మొదటి తరువాయి)



మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్ఎఫ్ , ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కత్తిరించిన భాగాలను తొలగిస్తూ, వాటర్ జెట్ ద్వారా బురదను తొలగిస్తున్నారు. ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద ప్రదేశం వరకు విద్యుత్, వెంటిలేషన్ పునరుద్ధరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, ఎస్‌డీఆర్ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం




(మొదటి తరువాయి)

కోళ్లను చంపి వాటిని నాలుగు అడుగుల లోతు గుంత తీసి జెసిబి సహాయంతో పూడ్చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కోళ్ల పామ్‌లలో పరీక్షలు నిర్వహించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బర్డ్ ఫ్లూ ఉన్న కోళ్ల ఫామ్‌కు పది కిలోమీటర్ల పరిధిని రెడ్ జోన్‌గా పరిగణిస్తున్నామని, ఆ ప్రాంతాన్ని మూడు జోన్‌లుగా విభ జించి పర్యవే క్షిస్తున్నామని అధికారులు తెలిపారు. హైదరాబాద్ శివారులో బర్డ్ ఫ్లూ కలకలం రేపడంతో ఆదివారం నగరం లో చికెన్ విక్రయాలు భారీగా తగ్గాయి. చేపలు, మటన్‌కు గిరాకీ పెరిగింది.

## రాయల్స్‌పై సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ

(మొదటి తరువాయి)

కిషన్(106 నాటౌట్) మెరుపు సెంచరీతో గర్జించగా.. గత సీజన్ ఫామ్ కొనసాగిస్తూ ట్రావిస్ హెడ్(67) ఊచకోత కోశాడు. భారీ ఛేదనలో సిమర్‌జీత్ సింగ్ దెబ్బకు కష్టాల్లో పడిన ప్రత్యర్థిని కమిన్స్ సేన 242కే కట్టడి చేసింది. సంజూ శాంసన్(66), ధ్రువ్ జురెల్(70)లు పోరాడినప్పటికీ రాజస్థాన్ ఓటమిని తప్పించలేకపోయారు.ఐపీఎల్‌లో రికార్డు బ్రేకర్ అయిన సన్‌రైజర్స్ పంజా విసిరింది. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌ను వణికిస్తూ సూపర్ విక్టరీ సాధించింది. టాస్ ఓడినప్పటికీ.. ఇషాన్ కిషన్(106 నాటౌట్ 11 ఫోర్లు, 6 సిక్సర్లు) సుడిగాలి ఇన్నింగ్స్‌తో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. భారీ ఛేదనలో రాజస్థాన్‌కు సిమర్‌జిత్ ఊహించని షాకిచ్చాడు.

ఓపెనర్ యశస్వీ జైస్వాల్(1), కెప్టెన్ రియాన్ పరాగ్(4)ను వరుస బంతుల్లో పెవిలియన్ చేర్చాడు. 24 పరుగులకే ఇద్దరు ప్రధాన బ్యాటర్లు పెవిలియన్ చేరగా.. షమీ ఓవర్లో నితీశ్ నితీశ్ రానా(11) పేలవ షాట్ ఆడి కమిన్స్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన సంజూ శాంసన్(66), ధ్రువ్ జురెల్(70)లు ధాటిగా ఆడారు. అర్ధ శతకాలతో చెలరేగిపోతున్న సంజూ(66)ను ఔట్ చేసిన హర్షల్ పటేల్.. 111 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆఖర్లో శుభమ్ దూబే(34), షిమ్రాన్ హిట్‌మైర్(42) ధనాధన్ ఆడినా ఫలితం లేకపోయింది.

**పోటీ పడి మరీ**

ఐపీఎల్ కెరియర్‌లో తొలి శతకం బాదిన ఇషాన్ కిషన్ బౌండరీల మీద బౌండరీలు బాదేస్తూ రాజస్థాన్ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు. అంతకంటే ముందు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(67), అభిషేక్ శర్మ(24)లు నువ్వా నేనా అన్నట్టు పోటీ పడి మరీ ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడి శుభారంభం ఇచ్చారు. అయితే.. స్పిన్నర్ థీక్షణ ఓవర్లో కవర్స్‌లో భారీ షాట్ ఆడిన అభిషేక్ .. యశస్వీ జైశ్వాల్ ఒడుపుగా క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు. 45 పరుగుల వద్ద తొలి వికెట్‌గా అభిషేక్‌ను వెనుదిరిగాక.. ఇషాన్ కిషన్(106 నాటౌట్) జతగా హెడ్ విజృంభించాడు. ఆర్చర్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4.. ఆఖరి రెండు బంతుల్ని సైతం ఫోర్లుగా మలిచాడు. ఇక థీక్షణ బౌలింగ్‌లో ఇద్దరూ తలా రెండేసి ఫోర్లు బాదడంతో.. ఆరెంజ్ ఆర్మీ జట్టు పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 94 రన్స్ కొట్టింది. ఆ తర్వాత అర్ధ శతకం సాధించిన హెడ్‌ను తుషార్ దేశ్‌పాండే పెవిలియన్ చేర్చాడు. 134 వద్ద ఎస్ఆర్‌హెచ్ రెండో వికెట్ కోల్పోయినా.. నితీశ్ కుమార్ రెడ్డి(5)తో హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నిర్మించాడు ఇషాన్. వీళ్ల జోరుతో 15వ ఓవర్లోనే జట్టు స్కోర్ 200 దాటింది. ఆ తర్వాత హెన్రిచ్ క్లాసెన్(34) అండతో ఇషాన్ మరింత ధాటిగా ఆడి.. సందీప్ శర్మ వేసిన 19వ ఓవర్లో వరుస సిక్సర్లతో సెంచరీకి చేరువయ్యాడు. దాంతో, హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేయగలిగింది.

## గాజాలో ఆగని మృత్యుఘోష..

(మొదటి తరువాయి)

ఉంటుందని పౌరసమాజం అంటోంది. ఇటీవల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత వారం వ్యవధిలోనే మళ్లీ దాడులు మొదలుకాగా.. వీటిలో దాదాపు 673 మంది చనిపోయారు. అయితే, మొత్తం మరణించిన వారిలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై గాజా ఆరోగ్యశాఖ స్పష్టత ఇవ్వలేదు. అయితే, ఇజ్రాయెల్ మాత్రం దాదాపు 20వేల మంది మిలిటెంట్లను చంపినట్టు పేర్కొంది. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మళ్లీ దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయిల్.. తాజాగా దక్షిణ గాజాపై భీకర దాడులకు పాల్పడుతోంది. శనివారం రాత్రి జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్ రాజకీయ నేత సహా పలువురు మహిళలు, చిన్నారులు చనిపోయారు. రఫా నగరాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ సైన్యం ఇప్పటికే ఆదేశించింది. దీంతో పాలస్తీనావాసులు తమ సామగ్రిని పట్టుకొని దుమ్ము రోడ్లపై బారులు తీరిన పరిస్థితి కనిపించింది.

## వాళ్లు బ్రిటిష్‌వాళ్ల కంటే దారుణం



(మొదటి తరువాయి)

అంబేద్కర్‌ల ఆశయాలను నెరవేర్చేందుకే రాజకీయాల్లోకి వచ్చిందన్నారు. ”బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్‌లు మాకు ఆదర్శం. మా కార్యాలయంతోపాటు పంజాబ్‌లోని ప్రతి ఆఫీసులో వారి ఫొటోలే ఉంటాయి. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆ ఫొటోలను తొలగించి వారికి నచ్చిన వాళ్లవి పెట్టుకున్నారు. గాంధీజీ చిత్రపటం లేదని విమర్శించిన కాంగ్రెస్ కూడా ఇప్పుడు మౌనంగా ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయి” అని కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించిన ఆయన.. ప్రస్తుత పాలకులు బ్రిటిష్ కంటే దారుణంగా ఉన్నారని మండిపడ్డారు. ఢిల్లీలో బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించేందుకు బీజేపీ ప్రభుత్వం నిరాకరిస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. యాప్ డౌన్‌లోడ్ చేసుకోకుంటే కండక్టర్లు పింక్ టికెట్ ఇవ్వడం లేదన్నారు. సౌకర్యాలు కల్పించకపోగా.. గతంలో ఉన్న వాటిని ఉపసంహరించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలకు రూ.2500 ఇవ్వాల్సి ఉందని, కానీ ఇంకా ఆ కార్యక్రమం ప్రారంభించలేదన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో బీజేపీ విఫలమైందని కేజ్రీవాల్ ఆరోపించారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# సీతారామ ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి

**-తెలంగాణ విద్యావంతుల వేదిక..... రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల డిమాండ్.**

**-సీతారామా ప్రాజెక్టులో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని వెంటనే న్యాయ విచారణ చేపట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వ సమాజం -వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:** ఆదివారం నాడు ఇల్లందు పట్టణ కేంద్రంలోని కొమరం భీం - అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వ జంపాల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2016లో ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని విశ్వ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాల త్రాగు సాగునీరు కోసం ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చుక్క నీరు ఇవ్వకుండా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా ( డి పి ఆర్)ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని విశ్వ డిమాండ్ చేశారు. సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్థిరీకరించడం లేదా రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్యని ఆయన అన్నారు. 2016లో కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం సంబంధం లేదని విశ్వ ఆరోపించారు. కెసిఆర్ శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతి, అక్రమాలకు సంబంధించి ఖమ్మం జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ శాసనసభ్యులు కోరం కనకయ్య, మురళి నాయక్, రామచంద్రనాయక్ లు మాట్లాడకపోవడం పలు అనుమానాలకు, అక్రమాలకు తావిస్తుందన్నారు. 2016లో ప్రతిపాదించి అనుమతించిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 7926.147 కోట్ల రూపాయలు కాగా రీడిజైన్ తర్వాత ఆ వ్యయాన్ని 13,243.50 కోట్ల రూపాయలకు పెంచి మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని విశ్వ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గు తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం సాగు తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని విశ్వ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మెంతెన వసంతరావు, ఆదివాసి నాయకులు పూనెం మురళీకృష్ణ, మద్దెల నేతాజీ, ఎమ్మార్పీఎస్ ఇల్లందు మండల నాయకులు ఈదుల ముత్తయ్య, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కోడెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల త్యాగం అజరామరం..

**-గొడిశాల వెంకన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి..**



**కేసముద్రం, మార్చి 23, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం అయినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మాట్లాడుతూ నూనుగు మీసాల నూతన యవ్వనంలోనే దేశభక్తిని అణువణువున నింపుకొని దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహోన్నత త్యాగమూర్తులు భగత్ సింగ్ రాజగురు సుఖదేవులని వారి ఆశయ సిద్ధికై కంకణ బద్ధులమై సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. యువతి, యువకులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్,జల్లే జయరాజు,Watch నరసయ్య, వేల్పుగొండ సావిత్ర, యాకాంబరం ,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**13.35 కోట్లతో గణపురం మండలంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**గణపురం,మార్చి 23 (తరంగాలు):** మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం రూ. 13.35 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. లక్ష్మారెడ్డి పల్లి బురకాయల గూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం గ్రామపంచాయతీ ఆవరణలో వడ్డీ లేని రుణాల చెక్కులు రూ. 6,91,26,525 విలువైన జంబో చెక్కులను మహిళ సంఘాలకు అందజేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మొదటిసారి మహిళా సంఘాలకు రుణ బీమా ప్రధాన భీమా ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ఆయన అన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు, ప్రహరీ నిర్మాణాలు, బీటీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఎ పి డి నరేష్, పంచాయతీరాజ్ డిఇ, ఎ ఈ, గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, కో ఆప్షన్ సభ్యులుఎండి చోటే మీయా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిది నేని అశోకు, దూడపాక శంకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు,జై భీమ్,జై సమీదన్ కార్యక్రమం ..



**డోర్నకల్ మరియు మహబూబాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరగని దయాకర్ తో రెండు నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు మరియు ప్రజా ప్రతినిధులుతో సమావేశ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి . రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేయడం కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం..ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:** జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్ భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్, మహబూబాబాద్, డోర్నకల్ అబ్జర్వర్ దయాకర్, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, రాజ్యాంగాన్ని మార్చలనే ఉద్దేశ్యంతో మతతత్వ పరిపాలన చేస్తున్న బిజెపి దుష్ట పాలనను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి మండలస్థాయి, గ్రామ స్థాయిలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను పాదయాత్ర ద్వారా కార్యాచరణ ఉంటుందన్నారు. పార్లమెంట్లో అపోజిషన్ లీడర్ గా రాహుల్ గాంధీ చాలా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీసుకెళ్దాం ప్రజల వద్దకు ఈ అంశాన్ని తీసుకెళ్దాం ఎందుకంటే రాజ్యాంగ స్ఫూర్తిదాత రాజ్యాంగ ప్రదాత భారతరత్న బిఆర్ అంబేద్కర్ అవమానించుకుంటుంది. రాబోయే రోజుల్లో మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ భారతదేశానికి ప్రధానమంత్రిగా చేయడమే మన యొక్క లక్ష్యం.మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్ ,జిల్లా నాయకులు,మండల నాయకులు ,గ్రామ పార్టీ నాయకులు డైరెక్టర్లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైటిడిఏ ఏర్పాటు చేయడం రాష్ట్రంలో ఒక గొప్ప శుభ పరిణామం

**-కాంగ్రెసు పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కొడిదల నరేష్**



**ఆలేరు ఆర్సీ,మార్చి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొడిదల నరేష్ పత్రికల వారితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి దేవస్థానం చైర్మన్, బోర్డు డైరెక్టర్ ఏర్పాటు చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వనికి అదే విధంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి, ముఖ్యంగా ఆలేరు ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి బోర్డు డైరెక్టర్లలో వికలాంగులకు కూడా ఆలేరు ఎమ్మెల్యే సముచిత స్థానం కల్పిస్తారని,కల్పించాలని కోరుకుంటున్నాం. వికలాంగుల పట్ల ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య ఎప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకరాలతో ఉంటారిని ఆశిస్తున్నామనీ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండలం జిల్లా వికలాంగుల నాయకులు బొబ్బల పద్మారెడ్డి, జామ సుధాకర్, సిరిపురం శ్రీను, ధనుంజయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర పురుగు నివారణ రైతులకు అవగాహన సదస్సు



**కేసముద్రం,మార్చి 23, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు రేపాక రోహిణి,, సిరి, శ్రేయ, ఉష) ఆర్ ఎ డబ్ల్యూ ఈ పి ప్రోగ్రామ్ లో భాగంగ ఉల్లికొడు మరియు కత్తెర పురుగు యొక్క యజమాన్య పథతుల గురించి రైతులకి అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆరిద్రపు శ్రీనివాస్ గడిపెల్లి రవికుమార్ అంబటి నాగమల్లు సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి కాసు సతీష్ లింగాల యుగేందర్ గునుగంటి శ్యామ్ కొనకటి ఐలయ్య రైతులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యవర్గం

**మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్.**

**స్వర్ణకారులకు ఎమ్మెల్యే అండ.**






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ప్రాంగణంలో నిర్వహించినట్టు తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యవర్గ 5వ సమావేశం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి.

## భగత్ సింగ్, రాజా గురు, సుఖదేవుల,94వ వర్ధంతి : సిపిఎం




**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లీ గ్రామంలో ఆదివారం రోజున భగత్ సింగ్, రాజాగురు,సుఖదేవుల 94వ వర్ధంతిని సిపిఎం పార్టీ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేవుల బిక్షం మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులను అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు భారత స్వాతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించి సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్ రాజా గురు సుగుదేవులు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని అన్నారు. భారతదేశ దాస్య విముక్తి కోసం జరిగిన పోరాటంలో తెల్లవాని గుండెను చీల్చి చెండాడిన వీర యోధులకు ఆదివారం రోజు వర్ధంతి సందర్భంగా ఘన నివళులర్పించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎండి ముజ్జు, పి బిక్షపతి, సోమయ్య, యాదిరెడ్డి, నవీన్, సత్యనారాయణ, సీతారాములు, అంజయ్య, వెంకటయ్య, తదిపరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీ వాసులు రాగటి ఆదినారాయణ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా మృతుడు ఆదినారాయణ పదో తరగతి స్నేహితులు 2000-2001 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన వారు 70,000 రూపాయల నగదుగా ఆర్థిక సహాయాన్ని అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, యేలగంధుల శ్రీనివాస్, ఎద్దు మచ్చగిరి, యాస రవి, మురారిశెట్టి వేంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రేముల ప్రసాద్, బూడిద రాజు, మేకపోతుల స్వామి, బబ్బూరి నాగరాజు, మహేశ్వరం అనంద్, వెల్మకన్నె ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులకు రూ.1000 కోట్లు కేటాయించాలి

**-రజకులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి**

**-తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ డిమాండ్**




**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పల్లెర్ల గ్రామంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ బడ్జెట్లో రజక వృత్తిదారులకు 1000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.25000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని ,దాంట్లో కేవలం 183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబి గాట్లు ఏర్పాట్లకు ,సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్నిటి అవసరాల కోసం 2025 -26 సంవత్సర బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ.1000 కోట్లు అవసరం ఉండగా కేవలం రూ.200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేసిందని ఉచిత విద్యుత్ పథకానికి రూ. 150 కోట్లు సంక్షేమం మరియు మోడ్రన్ దోబి ఘాట్ల నిర్మాణానికి కేవలం 50 కోట్లు ఏర్పాటు చేశారన్నారు. ఇవి ఏమాత్రం సరిపోవని బడ్జెట్లో సవరించి అసెంబ్లీలో ఆమోదం తెలుపవలసిందిగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రజక ఫెడరేషన్కు పాలకవర్గాన్ని నియమించాలని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రులు, కాలేజీలు,పోలీస్ బెటాలియన్లు, వివిధ దేవస్థానాల్లోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీ ఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు .ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకున్న వృత్తిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఒక్కోవృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారని, ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది . ఇస్త్రి షాపులకు ఉచిత కరెంటు మీటర్ సప్లైను ఏదో విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ పథకంలో బీసీ ఏ కోటలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ ఇవ్వాలని , ప్రమాద బీమా వర్తింపజేయాలని, రక్షణ చట్టం తేవాలని వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రజకులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వడాన్నీ స్వాగతిస్తున్నామని ,దానికి చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని రజక వృత్తిదారుల సంఘం స్వాగతిస్తుందన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు ఎలిమినేటి నగేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ, పైళ్ల ప్రశాంత్, వెలిమె కన్నె సత్యనారాయణ, ఎలిమినేటి వెంకటేష్, పోతుగంటి ఉప్పలయ్య, వెలిమె కన్య ప్రశాంత్, ఎలిబినేటి శ్రీను, పైళ్ళ రాములు, నేటి సురేషు పోతుగంటి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు సరుకుల పంపిణీ చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జడ్పిటిసిలు సుబ్బూరి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్, అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్ కుమార్,పల్లెపాటి రవికుమార్, రాంపల్లి , బాతుకు అశోక్,మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు,ముస్లిం మైనార్టీ సోదరీ సోదరిమణులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోండి.

**-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**

**-బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి.**

**-కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. జాగ్రత్త**

**-ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం.**

**-చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త...**

**-పెద్దలకు సూచన: ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి.**

**లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.**

**-మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:**




ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా I ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు.

**సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**

**ఎస్పీ మహబూబాబాద్**

# రాష్ట్ర బడ్జెట్ లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి

**–చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు**



**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేతి వృత్తుల సంక్షేమానికి నామమాత్రపు నిధులు కేటాయించడం పట్ల చేతివృత్తుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిర్లక్ష్యానికి నిదర్శనమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునారాలోచన చేసి చేతివృత్తుల సంక్షేమానికి 25 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని చేతి వృత్తుల సంక్షేమానికి నిధులు విడుదల చేసి అట్టి కుటుంబాలకు అందించాలని తెలంగాణ చేతివృత్తుదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున స్థానిక గెస్ట్ హౌస్ లో తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తులు చేస్తు జీవనం సాగిస్తున్నారని రాష్ట్రంలో వృత్తులు మరియు కులాల ప్రాతిపదికన 20 సహకార సంస్థలు కల్లుగీత,రజక, నాయి బ్రాహ్మణ,వడ్డెర, మేదర , విశ్వబ్రాహ్మణ ,కుమ్మరి, ఉప్పర కృష్ణబలిజ ,వాల్మీకి బోయ , బట్రాజ ,పెరిక, ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు,పద్మశాలి ,మేర ,గంగపుత్ర, లింగాయత్ మరియు ఈబీసీ సహకార సంస్థలు ఉన్నాయి. రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కోట్లలో కల్లుగీత సహకార సంస్థకు 68 కోట్లు, మిగతా 19 సహకార సంస్థలకు 50 కోట్ల చొప్పున కేవలం 1018 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్ కు 400 కోట్లు మాత్రమే కేటాయించారు. నామ మాత్రపు బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నదని విమర్శించారు. వృత్తిదారుల ఉపాధి మెరుగుపరుచుటకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. 2024-25 సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్ లో 25 వేల కోట్ల కేటాయించి వృత్తి దారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఉత్పత్తి వృత్తులు చేసెవారు నేత, గీత, మత్స్య, గొర్రెలు మేకలు పెంపకం,ఇనుము, కలప, ఇత్తడి, బంగారం, అల్లికలు, దూదేకుట, రాల్లు కొట్టడం, కుండలు, టైలరింగ్, సేవా వృత్తులు చేసేవారు రజక, క్షౌర, సాంస్కృతిక వృత్తులు చేసేవారు ఒగ్గు కథ, మందహెచ్చులు, దుబ్బుల కొలుపు, వాయిద్య కళాకారులు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితరులు నేటికి గననీయమైన సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారని. వృత్తుల్లోకి బడా పెట్టుబడి దారులు ప్రవేశించడంతో వ్యాపారంగా మారి వృత్తిదారులు వారి కింద జీతాలు తీసుకొని పనిచేసే కార్మికులుగా మారిపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత, స్వర్ణకారులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నారు. లిక్కర్ శీతల పానీయాల దాటికి కల్లుగీత వృత్తి మరింతగా దెబ్బతింటున్నది. రజక, క్షౌర లాంటి సేవా వృత్తులు యాంత్రీకరణ వల్ల ఆదాయం కోల్పోతున్నారు. పెత్తందారుల చేత కులవివక్ష, అవమానాలు, సాంఘీక బహిష్కరణలకు, దాడులు, దౌర్జన్యాలకు, హత్యలకు గురవుతున్నారు. మత్స్య సంపద రియల్ ఎస్టేట్, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వలన చెరువులు, కుంటలు, జలవనరులు కబ్జాలు కాలుష్యానికి గురవుతున్నాయి. గొర్రెలు, మేకలు పెంపకం వృత్తిలోకి పెట్లుబడిదారులు ప్రవేశిస్తున్నారు. వైద్యం, మేత సరిపడా ప్రభుత్వం అందించలేక పోతుంది. వడ్డెర, వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర, బట్రాజులు, బోయ, పూసల, టైలర్ వీరితో పాటు బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మందహెచ్చుల, దుబ్బుల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వృత్తులవారు వృత్తిలో బ్రతకలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తి చేసేవారి ఉపాది భద్రతకు, సామాజిక రక్షణకు, చిత్తశుద్ధితో పనిచేయాలి. సంక్షేమానికి బడ్జెట్ లో తగిన నిదులు కేటాయించాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇట్టి సమావేశంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు, తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, తెలంగాణ క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతరబోయిన సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తిని బిక్షం, మహిళా నాయకురాలు రాచకొండ రాములమ్మ, గుండు లక్ష్మి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మెతుకు అంజయ్య, కుర్మేటి యాదాయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**–డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

**–బిఆర్ఎస్ యువ నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదక ద్రవ్యాలు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జడల యశిల్ గౌడ్ ప్రతిఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్స్ దుర్వినియోగం పెరుగుతున్న సమస్యగా మారిందని ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తున్న దాన్ని యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా నేరాల పెరుగుదలకు కూడా కారణం అవుతున్నారని చెప్పారు. వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుం టున్నారని, క్షణికా ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటు అయితే అది వ్యసనంగా మారుతుంది అని మత్తుకు బానిసలు కావద్దని యువతకు ప్రతి ఒక్కరికి ఆయన సూచించారు. ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిపై ఉక్కు పాదం మోపాలని కోరారు. గంజాయి సరపర చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మారనున్న మానుకోట రూపురేఖలు

**–నియోజకవర్గ అభివృద్ధికై 500కోట్లకు పైగా ప్రతిపాదనలు.**

**–అసెంబ్లీ వేదికగా నియోజకవర్గ సమస్యలను ఏకరువు ఎమ్మెల్యే.**

**–సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి.**

**–పనిలో శ్రీమంతుడు ఎమ్మెల్యే మురళీ నాయక్.**

**–శంతన్ రామరాజుకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:** రానున్న రోజుల్లో మానుకోట రూపురేఖలు మారనున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు అన్నాడు. అసెంబ్లీలో మహబూబాబాద్ నియోజకవర్గ సమస్యలపై ఏకరువు పెట్టి అభివృద్ధి కోసం ఐదొందల కోట్లకు పైగా ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే మురళీ నాయక్ ను ఆదివారంనాడు క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపాడు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మహబూబాబాద్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మురళీ నాయక్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నాడు. ట్రాఫిక్ సమస్యలతో పాటు రోజురోజుకూ విస్తరిస్తున్న మానుకోటకు ఓఆరార్ నిర్మాణం కోసం 130 కోట్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం 280 కోట్ల నిధుల ప్రతిపాదనలు పంపారని ఆనందం వ్యక్తంచేశారు. అదేవిధంగా మానుకోటను విద్యాహబ్ గా మార్చే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నాడు. ఇందుకై 200 కోట్ల ప్రతిపాదనలు పంపినట్టు తెలిపాడన్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ లాంటి మౌలికసదుపాయాల కల్పనకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. ఇటీవలి తుఫానుకు దెబ్బతిన్న చెరువులు, కుంటలు పునర్నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాంతమైన భీమునిపాదం రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని అన్నాడు. స్వతహాగా డాక్టర్ అయిన ఎమ్మెల్యే మహబూబాబాద్ వైద్య కళాశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారన్నాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులకు సూచిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నాడని అన్నాడు. ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రజలు సృష్టించుకున్న ప్రజానాయకుడని.. అందుకనుగుణంగా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విరామమేరుగకుండా పనిచేస్తున్నాడని కితాబిచ్చారు. ఎక్కడ ఉన్నా మానుకోట అభివృద్ధి గురించే పరితపించే ఎమ్మెల్యే మురళీ నాయక్ పనిలో శ్రీమంతుడని క్షణం తీరిక లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మురళీ నాయక్ లు మానుకోటకు రెండు కళ్ళలాంటి వారని అన్నారు. ప్రభుత్వ పథకాలను గొప్పదనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన భాద్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. తద్వారా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇంకా ఈకార్యక్రమంలో బంజెర వెంకట్ రెడ్డి, అజయ్, బోయిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## షాహిద్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల పోరాట స్ఫూర్తితో విద్యార్థి యువత ముందుకు సాగాలి





**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** భారతదేశ బానిస సంకెళ్ళను తొలగించాలని దేశ స్వతంత్రం కోసం పరాయి పాలన పీడనను వ్యతిరేకిస్తూ నూనుగు మీసాల లేత నూతన యవ్వనములోనే తమ ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబాన్ని సైతం ముద్దాడిన షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94వ వర్ధంతి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల వారి త్యాగాల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి ట్రంప్ ద్రోహంకారానికి వ్యతిరేకంగా యువత విద్యార్థులు లోకం ముందు భాగాన నిలబడి పోరాటం చేయాలని. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ షాహిద్ భగత్ సింగ్ విగ్రహాల పోరాట కమిటీ కన్వీనర్ సుంచు దేవయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామ్ రెడ్డి ,కమిటీ కో కన్వీనర్ బేజాడి కుమార్, గ్రామ పెద్దలు వంటేరు పెంటా రెడ్డి, ఇప్ప రామకృష్ణయ్య, కమిటీ నాయకులు, సుంచు మల్లయ్య, బర్మా బాబు, కొండం ఉపేందర్ రెడ్డి, బాల సిద్ధులు, ఇప్ప శ్రీనివాస్, సుంచు బాలయ్య సుంచు రాజు, పల్లపు రాములు ఇప్ప సాయి, బగ్గ భాను, యువకులు చిన్నారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ,బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలి

**–సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు**



**మార్చి 23(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజున ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమం సంధర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమానికి ఆకర్షితులై స్వాతంత్ర్య పోరాటంలో యువకులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసిన గొప్ప నాయకుడని, వారు తుపాకులను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అని అన్నారు.వారి యొక్క స్ఫూర్తితో నేటి యువత డ్రగ్స్ మరియు బెట్టింగ్లకు పాల్పడకుండా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహ్మద్ నయీమ్, ఉపాధ్యక్షులు బాషబోయిన నరేందర్, సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ , మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, ఏఐవైఎఫ్ మండల కౌన్సిల్ సభ్యులు మరుపాక లోకేష్, పంజాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం.రఘునందన్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్




**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆదివారం రోజు మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం రఘునందన్ రావుని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షానూర్ కి తన ఆశీస్సులు అందచేసారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## తెలంగాణ ప్రభుత్వం70 కోట్లు ఖర్చు చేసి ఇస్తున్న ఇఫ్తార్ దావత్ లను విరమించుకోవాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:**
ఈ ఏడాది రంజాన్ మాసంలో ప్రభుత్వం ఇచ్చే" ఇఫ్తార్ దావతులకు"70 కోట్ల రూపాయలు కేటాయించినట్టు తెలుస్తోంది. తెలంగాణలోని ఏ ముస్లిం కూడా ఇస్తారు దావత్ కావాలని అడగలేదు. ఇప్పటికే ఆర్ధిక కష్టాల్లో నడుస్తున్న ప్రభుత్వానికి ఈ 70 కోట్ల ఖర్చు అవసరం లేదు. అనవసరమైన ఖర్చుతో మా ముస్లింలకు దావత్ వద్దంటూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని ముస్లిం సంఘాలు విజ్ఞప్తి చేస్తున్న, ప్రతిఘటిస్తున్న ప్రభుత్వం వినకుండా,ఈ 70 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముంది? గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా మా పాలన ఉంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం "ఇఫ్తార్ దావత్ ల పేరుట వృధా ఖర్చు చేసినట్టుఈ ప్రభుత్వం కూడా ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సిన" అవసరం లేదు.ఈ 70 కోట్లతో ఒక్కొక్కపేద ముస్లింయువతకు లక్ష రూపాయల చొప్పున స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసిన 7,000 మంది జీవితాలు బాగుపడతాయి.ఇఫ్తార్ పార్టీలతో ముస్లింలకు ఒరిగేదిఏమీలేదు. ప్రభుత్వం అనవసరమైన ఖర్చు తగ్గించుకుంటే బాగుంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి "ఇఫ్తార్ దావత్ కు కేటాయించిన ధనాన్ని ఇతర కార్యక్రమాలకు,లేదా ముస్లిం నిరుద్యోగయువతకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

**– అహ్మద్ ఖాన్**
**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ.**

## జాన్ సూర్యారావు భౌతిక దేహానికి నివాళులు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:**
దళిత బహుజన ఆత్మబంధువు, అంబేద్కర్ ఆశయ సాధన లో నిరంతరం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ ఉద్యమకారుడు సందెపోగు జాన్ సూర్యరావు అనారోగ్య కారణాల వలన, నిన్న మరణించడం జరిగింది. దూడ్డేల రామ్మూర్తి తెలంగాణ రాష్ట్ర సహాయక కార్యదర్శి కెవిపిఎస్,చాగంటి ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్తనపల్లి లోని తన కుమార్తె నివాసంలో జాన్ సూర్యారావు భౌతిక దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది. మానుకోట ప్రాంతంలో సుదీర్ఘకాలంగా దళిత బహుజన ఉద్యమాలకు అండగా ఉంటూ వందలాదిమంది కార్యకర్తలను తయారు చేసి ,అంబేద్కర్ ఆలోచన విధానంలో జీవిస్తూ,సమాజానికి తన వంతు సేవలు చివరి వరకు కూడా నిర్విఘ్నంగా కొనసాగించిన గొప్ప మానవతావాది అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**దూడ్డేల రామ్మూర్తి తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా సెల్ 9949425758.**

## ఎడవల్లి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి...



**పాలేరు ఆర్సీ 23 మార్చి (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో ఇటీవల గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి రామి రెడ్డి మాతృమూర్తి శ్రీమతి ఎడవల్లి మాణిక్యమ్మ మృతి. చెందడంతో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎడవల్లి రామిరెడ్డిని పరమార్శించి మనోధైర్యం కల్పించారు. మాణిక్యమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఎర్రబ్రోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ (ఎంపీపీ) మాజీ సి డి సి చైర్మెన్ జోకూరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అలింగ గోవింద లింగారెడ్డి, మారోజు భీష్మాచారి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, చాట్ల పరుశురాం, భయ్యా వినయ్, స్థానిక నాయకులు బండ్ల మంగిరెడ్డి, పుల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

# యాదగిరిగుట్టలో జిల్లా,మండల కాంగ్రెసు పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో మీటింగ్









**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఆదివారం రోజున జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మండల టౌన్ అనుబంధ సంఘ నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేయనైనది. తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన భువనగిరి అసెంబ్లీ, ఆలేరు అసెంబ్లీ,రాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలం టౌన్ వార్డులు గ్రామాల్లో హలో జై బాబు ,జై భీమ్ ఈ సంవిధాన నినాదాలతో జిల్లా వ్యాప్తంగా సంవత్సరం పాటు ప్రతి గ్రామంలో మండలంలో జై భీమ్ నినాదంతో ప్రజలు మమేకంతో ముందు కెళ్తాం. కాంగ్రెస్ పార్టీ చరిత్రను ప్రతిష్ట పరుస్తాం అని అన్నారు. అనంతరం బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారతదేశంలో విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటుంది. గత పది సంవత్సరాలు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది. దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ కాలరాస్తూ నేటి బిజెపి పాలకుల తీరు తీవ్రంగా ఆక్షేపనీయంగా ఉంది. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టుబొట్టు తిండి పూజ అన్నిటిపై ఆకాంక్షలు పెడుతూ ప్రజా హక్కులకు భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. బాధ్యత ప్రతి భారతీయునిపై ఉన్నది. అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందాం. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడలేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం. అందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాల ఉద్దేశం. ప్రతిజ్ఞ కార్యక్రమం కూడా ఉన్నది. భారతీయులైన మేము రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైందిగా ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా భావిస్తాం మాకు సర్వ బహుమత లౌకిక ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకుని దానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన బావ ప్రకటన అంతస్తులోనూ అవకాశంలోనూ సమానత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన బేధాలు లేకుండా అందరికీ సమాన హక్కుల బాధ్యతలు రాజ్యాంగం కల్పించింది. ఇటీవల పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తినీ దెబ్బతీస్తున్న ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతి నెలకొల్పుతున్నాయి. విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విదేశీయులను రెచ్చ గొడుతున్నాయి.ఇలాంటి తరుణంలో శాంతి ఆహింసలను మూల సూత్రంగా మనకు బోధించిన మహాత్ముని స్ఫూర్తిగా మనుషులంతా ఒకటే రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలుపరుస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో హర్నిశలు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఈ కార్యక్రమంలో అన్ని మండల అధ్యక్షులు టౌన్ బ్లాక్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు మార్కెట్ చైర్మన్ మహిళా అధ్యక్షురాలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ డిసిసి అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డికి సన్మానం అలాగే రాష్ట్ర పిసిసి కోఆర్డినేటర్ సంధ్య రెడ్డికి స్వాగతం పలికడం జరిగింది.బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, కృష్ణారెడ్డి, భరత్ గౌడ్, కానుగు బాలరాజ్ ,యాదగిరి, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, డాకూర్ ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సేవాదళ్ సప్పిడి శిరీష, యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ అంకం రాజేష్, మండల అధ్యక్షులు రాజశేఖర్,మోటకొండూర్ అధ్యక్షులు జల్తారాజు, ఆలేరు అధ్యక్షులు సురేందర్ రాజు గౌడ్, వేషాల ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం చాలా ఘనంగా జరుపుకున్నారు. 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలంగా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావిలలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటిఐలో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సంస్థలలో మరియు దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో చాలా ఘనంగా జరుపుకున్నారు. 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీయూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలంగా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ,నావిలలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో,దేశ విదేశాలలో కృషి ఐటిఐలో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కృషి ఐడిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌండర్ దరిపల్లి అనంతరాములు, స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సంస్థలలో మరియు దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కర కాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.
ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# శామీర్పేట చెరువు రాష్ట్ర ముఖ్యమంత్రికి గుర్తుకు రాదా?

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మేడ్చల్ జిల్లాలో ఉన్న షామీర్పేట చెరువును రిజర్వాయర్ చేసి బొమ్మలరామారం మండలానికి సాగు త్రాగునీరు అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి గుర్తుకు ఎందుకు రాదు చిన్నచూపు ఎందుకని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.ఆదివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండల కేంద్రంలో షామీర్పేట చెరువును రిజర్వాయర్ చేయాలని సాగునీరు అందించాలని రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో ఉన్న వర్ష ఆధారితమైన షామీర్పేట చెరువును రిజర్వాయర్ చేసి వస్తున్న కాలువను వెడల్పు లోతు చేసి రైతులకు సాగు త్రాగునీరు ఇవ్వాలి దీనికోసం గత రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల సంక్షేమే మా ధ్యేయమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న పెద్ద నీటి కాలువల నిర్మాణం చేపడతామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న రైతులకు శాశ్వతమైన సాగునీరును అందించే చెరువులు కాలువలు అభివృద్ధి చేయడం కోసం బడ్జెట్ సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి షామీర్పేట చెరువు అభివృద్ధి చేయడం కోసం ఎందుకు బడ్జెట్ కేటాయించలేదని దీనితో రైతుల పట్ల ప్రేమ



ఉన్నదా లేదా అనేది ప్రజలకు అర్థమవుతుందని పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ మీద ఉన్న ప్రేమ రైతులకు సాగు త్రాగునీరు అందించే కాలువలు చెరువులు అభివృద్ధి చేయడం కోసం రిజర్వాయర్ చేయడం కోసం బడ్జెట్ కేటాయించలేదని షామీర్పేట చెరువు సుమారు 0.6 టిఎంసిలు ఉన్న చెరువు ఈ చెరువు ద్వారా మూడు వేలకు పైగా ఎకరాలు సాగునీరుకు ఉపయోగపడి గ్రౌండ్ వాటర్ పెరిగి త్రాగునీరుకి ఉపయోగపడతాయి.ఈ షామీర్పేట చెరువు రిజర్వాయర్ చేయాలని అనేక పోరాటాలు కూడా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని బొమ్మలరామారం మండలంలోని రైతులు కేవలం షామీర్పేట చెరువు నీరు ఆధారంగానే సుమారు 20 గ్రామాల ప్రజలు వ్యవసాయం చేసుకొని జీవనం గడుపుతున్నారని వెంటనే చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి రిజర్వాయర్ చేసి కాలువలను వెడల్పు చేసి సాగు త్రాగునీరు అందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేస్తామని వారు అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొలగాని వెంకటేశం, గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైర్ల శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు అన్నమైన వెంకటేశం, బి ఎస్ పి మండల అధ్యక్షులు బిక్షపతి,ఎస్టీ సంఘం మండల అధ్యక్షులు కేంసారం నాగరాజు, జి ఎం పి ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల నాయకులు లక్ష్మీకాంత్, నాయకులు నవీన్ గౌడ్, భరత్, గ్రామీణ పేదల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, సంసారం యాదగిరి, సత్యనారాయణ , పున్నమ్మ ,నరసింహ , తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక

**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** ఒకే దేశము ఒకే ఎన్నిక కార్యాశాల మోటకొండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ పల్లా జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింధ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు పోతుంది అని రచ్చ శ్రీనివాస్ అన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో 2023 సెప్టెంబర్ 2న జమిలి ఎన్నికలపై ఉన్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. లోకసభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే సాధ్యాసాధ్యాలను పరిశీలించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ విస్తృతమైన ప్రజా, రాజకీయ అభిప్రాయాన్ని కోరింది. కమిటీ పరిశీలనలు, రాజ్యాంగ సవరణల కోసం దాని సిఫార్సులతో పాటు పాలన, వనరులు, ప్రజల మనోగతాలపై జమిలి ఎన్నికల ప్రభావ అంచనాలపై ఈ నివేదిక వివరణాత్మక సమీక్షను అందిస్తుంది. కమిటీకి 21,500కు పైగా సూచనలు రాగా వాటిలో 80 శాతం జమిలి ఎన్నికలకు అనుకూలంగా ఉన్నాయి. దేశం నలుమూలల నుంచి సూచనలు వచ్చాయి. 47 రాజకీయ పార్టీలు అభిప్రాయాలను తెలిపాయి. వీటిలో 32 పార్టీలు ఏకకాల ఎన్నికలకు మద్దతు తెలిపాయి. వనరులను తగిన విధంగా వినియోగించుకోగలగడం, సామాజిక సామరస్యం వంటి ప్రయోజనాలను ఇవి పేర్కొన్నాయి. ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభావాలు, ప్రాంతీయ పార్టీలను పక్కన పెట్టడంపై 15 పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ ఎన్నికల కమిషనర్లు, న్యాయనిపుణులతో కమిటీ





సంప్రదింపులు జరిపింది. ఏకకాల ఎన్నికల భావనను వారిలో ఎక్కువ మంది సమర్థించారు. వనరుల వృథా, తరచూ ఎన్నికల వల్ల కలిగే సామాజిక-ఆర్థిక అంతరాయాలను వారు ప్రధానంగా పేర్కొన్నారు.సీఐఐ, ఫిక్కీ, అసోచామ్ వంటి వ్యాపార సంస్థలు ఈ ప్రతిపాదనను సమర్థించాయి. తరచూ ఎన్నికల వల్ల కలిగే అంతరాయాలు, ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా ఆర్థిక స్థిరత్వంపై సానుకూల ప్రభావాన్ని అవి ప్రముఖంగా పేర్కొన్నాయి. లోక్ సభ, రాష్ట్రాల శాసన సభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా భారత రాజ్యాంగంలోని అధికరణలు 82ఎ, 324ఎ లకు సవరణలు చేయాలని కమిటీ ప్రతిపాదించింది. ఏకకాల ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది. లోకసభ, శాసనసభ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం. లోకసభ, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరిగిన 100 రోజుల్లోగా పురపాలక సంఘాలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం. ప్రభుత్వంలోని మూడు అంచెలకూ ఒకే ఓటరు జాబితా, ఒకే ఈపీఐసీని రూపొందించాలని సిఫార్సు చేసింది. ఇది ఒకటి కన్నా ఎక్కువ చోట్ల ఓట్లుండడాన్నీ, తప్పులనూ తగ్గించడం ద్వారా ఓటరు హక్కులను పరిరక్షిస్తుంది.తరచూ ఎన్నికలు జరగడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై ఆందోళన ప్రజల సూచనల్లో వ్యక్తమైంది. ఓటరు అలసట, పాలన పరమైన అంతరాయాల వంటి ఆందోళనలను ప్రజలు వెలిబుచ్చారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా వీటిని తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ ,జోరుక ఎల్లేష్, గాజుల బాలరాజు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి, మండల నాయకులు నాగరాజు, బాల్ద నరసింహ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తొడిగల సురేందర్ రెడ్డి, భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షుడు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చాడ రజిత రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చాడ కొండల్ రెడ్డి, పైళ్ళ వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు నుచ్చు క్రాంతి కుమార్, పూర్మ తిరుమల్, గడ్డం తిరుమల్ రెడ్డి, మల్లం కృష్ణ, జీవిలికపల్లి శ్రీను, సొప్పరి సాయికుమార్, గాజుల బంగారి, పార్టీ నాయకులు గుర్రం అంజిరెడ్డి, భూమండ్ల మురళి, యాస కృష్ణారెడ్డి, చిలుముల శంకర్ రెడ్డి, వాకిటి అనిల్ రెడ్డి, సుల్తాన్ సతీష్, కొత్తపేట స్వామి, తొడిగల నరేందర్ రెడ్డి, మాటూరి వెంకటేష్ ,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ త్యాగశీలత నేటి యువతకు మార్గదర్శనం కావాలి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:** దేశం కోసం నాడు భగత్ సింగ్ చేసిన పోరాటం నేటి యువతకు మార్గదర్శనం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో భగత్సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం రాజ్ గురు, సుకుదేవ్ లతో విప్లవ పంథాలో పోరాటాన్ని నడిపి, పార్లమెంటుపై పొగ బాంబు విసిరి దేశ ప్రజల స్వతంత్ర ఆకాంక్షను వెలిబుచ్చి, ఆంగ్లేయుల కుట్రలో భాగంగా 23 సంవత్సరాల వయసులోనే చిరునవ్వుతో ఓరి తాడును ముద్దాడి , యువతలో దేశభక్తిని రేకెత్తించిన మహోన్నత త్యాగశీలి భగత్ సింగ్ అని, నాటి నుండి నేటి వరకు యువతకు ఆదర్శప్రాయుడుగా స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న బుడం వెంకన్న దూది కట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, నిలిగొండ నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంలో మార్పులు చేయండి.


బీజేవైఎం కళాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్



**గణపురం, మార్చి 23(తరంగాలు):** తెలంగాణ ప్రభుత్వము యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకమును స్వాగతిస్తున్నామని, కానీ పథకం యొక్క అర్హతలో కొన్ని విషయాలు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని బీజేవైఎం కళాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ అన్నారు.కావున ప్రభుత్వం అలోచించి మార్పులు చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని కోరారు.ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డును పరిగణలోకి తీసుకున్నారని అనేకమందికి తెల్ల రేషన్ కార్డులులేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తెల్ల రేషన్ కార్డులు ఇంతవరకు అర్హులకు జారీ చేయలేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 18 నుండి 35 సంవత్సరాలులోపు ఉన్న వారే దరఖాస్తు చేసుకోవాలని అనే నిబంధన పెట్టడం కూడా సరైనది కాదన్నారు.కనీస వయసు 45 సంవత్సరాల వరకు ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ పథకాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారే అర్హులు అంటూ ఉందన్నారు.ఓసి కులంలో కూడా నిరుపేద నిరుద్యోగులు ఉన్నారని, వీరిని కూడా అర్హులుగా చేర్చాలని సూచించారు. రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కూడా అమల్లో ఉందన్నారు.మరి వారిని ఎందుకు అనర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారికి అలాగే45 సంవత్సరాల వయసు సడలింపు ,ఓసి వారికి కూడా అవకాశం ఇచ్చే విధంగా మార్పులు చేయాలని మంద మహేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన





ఆకాంక్షించారు.నెలవంక చూసినప్పటినుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు.రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య . ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి , ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# యువత అమరవీరులను తప్పక స్మరించుకోవాలి.

డా నాగరాజు

మానుకోటలోఘనంగా షహీద్ దివస్ వేడుకలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరోమార్చి23 తరంగాలు:**
ఆదివారం రోజున భరతమాత ముద్దుబిడ్డలు స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల 94 వ వర్ధంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు.మొదట స్థానిక విస్డం స్కూల్ సర్కిల్ దగ్గర సుఖ్ దేవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, తదుపరి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి స్థానిక శ్రావణి రెస్టారెంట్ ఎదురుగా రాజ్ గురు చిత్రపటఞ తప్పక స్మరించుకోవాలని, భగత్ సింగ్ సుగుదేవ్, రాజ్ గురువుల ప్రాణత్యాగం మరువలేనిదని మానుకోటలో సుఖ్ దేవ్, రాజ్ గురుల విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రోహిత్ మైస, కన్వీనర్ బోనగిరి లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ వోబ్బిలి శెట్టి రామకృష్ణ ,సామ శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు సోమయ్య, మధు,రఘు ,చింతల శివకృష్ణ , బాలలు రిదీ ప్రియాన్ష,రుద్రాన్ ,మేఘ దత్తాత్రేయ సావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పట్నం కార్యక్రమంలో పాల్గొన్న మార్నేని దంపతులు





**ఐనవోలు,23మార్చి,తరంగాలు:**
ప్రముఖ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా చివరి ఆదివారం రోజున ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పెద్ద పట్నం, మల్లిఖార్జున స్వామి,బలిజ మెడాలమ్మ,గొల్ల కేతమ్మ వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి దంపతులను కండువా కప్పి సన్మానించారు.

# సీసీ రోడ్ పనులు ప్రారంభం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 23,(తరంగాలు):**
మండలంలోని ఓబులపుర్ గ్రామంలో ఎమ్మెన్నార్ ఇ జి ఎస్ సీడిఎఫ్ & యస్ జిఫ్55 లక్షల నిధులను మంజూరు చేసినతెలంగాణ రాష్ట్ర మాజీ ఉముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ గ్రామ ప్రజా అభివృద్ధి పై పట్టు విడవకుండా. .ఓబులాపూర్ గ్రామ ప్రజలకు అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా అని ఇచ్చిన మాట ప్రకారంగా గతంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ రోజు గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం చేయిస్తునందుకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ మా గ్రామ ప్రజలు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో జరుగుతాయాన్ని ఆశిస్తూ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గార్లపాటి నీరజ రెడ్డి నిధుల నుండి 10 లక్షలు ఎంఎన్ఆర్ఇజిఎస్ & యస్ జిఫ్ నిధుల నుండి 45 లక్షలు జఫర్గడ్ పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు మంజూరైన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి,మాజీ ఎంపీటీసీ చంద్రయ్య,కుమారస్వామి, పాక్స్ డైరెక్టర్ వాంకుడోత్ శంకర్ నాయకులు. వంగాల దయాకర్,గబ్బేట శివయ్య, మొగులగాని రవి,బురుగు రాజు,లోంక మహేందర్,రాజు,అజ్జురి వెంకన్న అవధూత కృష్ణమూర్తి గబ్బెట,దేవదాస్, అలగోజు శేఖర్,మొగలగాని అశోక్,మహిళలు యువకులు పాల్గొన్నారు.

# మాటూరు గ్రామం నుండి వర్టూరు గ్రామం వరకు అతి ప్రమాదకరంగా కంకర తేలిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి






**-బీటీ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాలి**

**-మోటాకొండూర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్**

**ఆలేరు ఆర్సీ, మార్చి 23(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం మాటూరు గ్రామం నుండి వర్టూరు గ్రామం వరకు అతి ప్రమాదకరంగా గుంతల మయంగా మారిన కంకర తేలిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటి రోడ్డు పోయాలని సిపిఎం పార్టీ మాటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. అనంతరం నిర్వహించన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ రోజువారిగా గ్రామస్తులు ప్రజలు రైతులు అనేకమంది వ్యాపార నిమిత్తం అటు మండల కేంద్రానికి అవసరం నిమిత్తం వివిధ గ్రామాలకు రోడ్డు వెంట పోతుంటారని గుంతల మయంగా మారి కంకర తేలడంతో అనేక ప్రమాదాలు జరిగినాయని కొంతమంది మరణించారని కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారారని బీటీ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి15 నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటీలలో 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పిందని ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇప్పటికీ దరఖాస్తులు చేసుకున్న వారి సమస్యలు ఏమి కూడా పరిష్కారం చేయలేదని ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ మిగతా గ్యారెంటీ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి. గ్రామాలలో పెన్షన్ మంజూరు కాక దాదాపు రెండు సంవత్సరాలు అయిందని అర్వత కలిగినపేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని ఇల్లు లేని పేద ప్రజలంతా గత పది సంవత్సరాలుగా ఎదురు చూసి అర్ధాకలితో అలమటిస్తూ ఆశలకి పరిమితమైనరని వెంటనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు అందించాలని రేషన్ కార్డు లేని లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని గ్రామాల్లో సర్పంచ్ ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి కుంటూ పడిందని తక్షణమే ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు ప్రతినెల అకౌంట్లో వేయాలని రాష్ట్రంలో ఉన్న మహిళలంతా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బైరపాక సర్వయ్య, సహాయ కార్యదర్శి బైరపాక ఇస్తారి, మాటూరి బాలరాజు, బొలికొండ మాతయ్య, జనగాం యాదయ్య, దడిగె రాములు, బైరపాక కార్తీక్, వాకిటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, బోలికొండ సత్తయ్య, ఏర్పుల నరసింహయ్య, ఎరుకలి భద్రమ్మ, చంద పెల్లి జంగాలు ,బైరపాక ఎల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవిత చరిత్ర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం

**జఫర్గడ్ ప్రతినిధి:మార్చి 23(తరంగాలు):**
మండలంలోని తమ్మడపల్లి జి సాగరం తిమ్మాపురం ఓబులాపురం సూరారం తీగారం జఫర్గడ్ హిమ్మత్ నగర్ కునూర్ గ్రామాలలో భగత్ సింగ్ రాజగురు సుకుదేవుల 94వ వర్ధంతి నీ ఘనంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా జఫర్గడ్ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు మాట్లాడుతూ భరతమాతను దాస్య సుంకాల నుండి విడిపించడం కోసం ప్రాణత్యాగం చేసి ప్రతి భారతీయుడిలో ఒక విప్లవాగ్ని రగిలించిన విప్లవదారుడు పట్టువిడవని వీరుడు భగత్ సింగ్ 13 సంవత్సరాల వయసులో 1919లో జలిని వాళ్ళ ఉద్యమాన్ని చూసి ఆకర్షితుడై స్వతంత్ర ఉద్యమంలో క్రియసీలకంగా పాల్గొన్నారు తమ తల్లిదండ్రులకు ఒక ఉత్తరం లో నా జీవితం దేశానికి



అంకితం చేస్తున్నానని నా లక్ష్యం దేశమాత విముక్తి కోసమే అని 1920లో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపించి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరిగింది 1928 సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాహోర్లో జరిగిన సంఘటనకు మీరే బాధ్యులని భగత్ సింగ్ రాజగురు సుగుదేవులను బ్రిటిష్ ప్రభుత్వం జైల్లో వేయడం జరిగింది. తర్వాత బ్రిటిష్ వారికి లొంగిపొమ్మని లేదంటే ఉరితీస్తామని చెప్పడంతో భరతమాత విముక్తి కోసం ప్రాణాలను తృణపాయంగా ఇస్తామని మీకు లొంగిపోయే ప్రసక్తి లేదని తేల్చి చెప్పడంతో 1933 మార్చి 23వ తారీకు రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అనధికారికంగా ముగ్గురిని ఉరి తీయడం జరిగింది వీరి శవాలను తల్లిదండ్రులకు ఇవ్వకుండా బ్రిటిష్ వారు కాల్చి వేయడం జరిగిందని వారి ఆశయాలకు మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాటా సుధాకర్ వద్ద కొండ సుధాకర్ నల్ల తీగల శ్రీను ఎస్.కె ఇక్బాల్ నక్క యాకయ్య ఏం పెల్లి అజయ్ ఎస్.కె ఇక్బాల్ నర్సింగ్ రోజు రాపర్తి రజిత యాతం సమ్మయ్య పార్టీ సభ్యులు మొగలగాని రాములు వద్ద కొండ రాజు పులిగిల్ల నాగరాజు తాటికాయల రేణుక వేల్పుల రాములు ఎండి శంషుద్దీన్ నీరటి కొమురయ్య భారతమ్మ లక్ష్మి చిరంజీవి పిన్నింటి సమ్మయ్య చాగంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట మార్చి 23 తరంగాలు:**
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో భగత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కమ్యూనిటీ హాల్ భవనాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో ధర్మరావుపేటలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ యూత్ క్లబ్ అభివృద్ధికి ఐక్యతకు నిదర్శనంగా పనిచేస్తుందని కొనియాడారు భగత్ సింగ్ యూత్ క్లబ్ సభ్యులు ఐకమత్యంతో కలిసి గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషి తనను ఎంతగానో ఆకర్షించిందని తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు వీరి అభివృద్ధికి సహకరించాలని ఉద్దేశంతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ 2020 సంవత్సరంలో మంజూరు చేయడం జరిగిందని 131 మంది సభ్యులతో క్రమశిక్షణ ఐక్యతతో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్



ను అభివృద్ధి చేస్తున్న వారికి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తూ ఆర్థికంగా నిలబడినందుకు చాలా సంతోషంగా ఉందని పెద్ది ఆనందం వ్యక్తం చేశారు ఆధునికమైన శాస్త్రీయ వ్యవసాయ విధానాలతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి రైతులు సమైక్యంగా అభివృద్ధి చెందాలని స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు నాబార్డు నుండి నిధులను తీసుకువచ్చి ఫామ్



మేకనైజేషన్ సీడ్స్ ప్లాంటును అందించడం జరిగిందన్నారు ప్రస్తుత ప్రభుత్వాలు ఆశించిన మేరకు సహకారం అందించకపోవడంతో కొన్ని సంఘాలు నిర్వీర్యమైపోయాయని భవిష్యత్తులో వీటిని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం భగత్ సింగ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు పెద్దిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి మండల పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ యూత్ క్లబ్ సభ్యులు గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట





**జఫర్గడ్ ప్రతినిధి, (తరంగాలు):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి సంబందించిన 25మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 25లక్షల 02వేల 900రూపాయల విలువ గల చెక్కులను అలాగే 66మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 23లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను మొత్తం 91మంది లబ్ధిదారులకు 48లక్షల 03వేల 900రూపాయల విలువగల చెక్కులను మరియు స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 01వేయి 972రూపాయల విలువగల చెక్కులను అలాగే 57మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 19లక్షల 08 వేయిల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 74మంది లబ్ధిదారులకు 36లక్షల 09వేల 972 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 3ఏళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కుంగిపోయి పనికిరాకుండా పోయిందని అన్నారు. 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదుల ప్రాజెక్టు కు కనీసం 500కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదుల కాలువలు పూడిక తో, చెట్లు పెరిగి అద్వానస్థితిలో ఉన్నా పట్టించుకోని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని దేవాదుల వద్దకు వెళు_న్నారని ప్రశ్నించారు. దేవాదుల 3వ దశ పై ఏ అవగాహనతో మాట్లాడుతున్నారని, 3వ దశ టన్నెల్ పొడవు ఎంత నీరు ఎక్కడికి వెళ్తుందో తెలియని వారు ఈ రోజు దేవాదుల పంపు హౌస్ వద్దకు వెళ్లి ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉండి ఏనాడూ కాలువల వెంట తిరగని వాడు, కాలువలలో తట్టెడు మట్టి తీయని వాడు ఈ రోజు దేవాదుల కాలువల గురించి మాట్లాడటానికి కొంచమైనా సిగ్గు ఉండాలని ఆరోపించారు. ఎన్నేళ్లు గుర్తుకు రాని దేవాదుల పంపు హౌస్ ఈ రోజు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు.వరంగల్ జిల్లా వరప్రదాయిని దేవాదుల ప్రాజెక్టు అని, దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తే 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని వెల్లడించారు. దేవాదులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలనే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. ఏడాది లోగ నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పట్టించుకోనని కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నాకున్న ఏకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలకు పునాది వేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం





-ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం

-జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుంది

-ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి,23మార్చి,తరంగాలు:** హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాశ్ రెడ్డి లు అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పిలుపుతో దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెండు జిల్లాకు ఇంచార్జ్ లుగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాయల నాగేశ్వర్ రావు లను నియమించారు.ఈ సన్నాహక సమావేశంలో పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అడుగడుగునా మోడీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని మండిపడ్డారు.రాజ్యంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ ను అవమానించడమేనని అన్నారు.దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశమని అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రాతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. రాజ్యాంగ విలువలని గౌరవించే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని తెలిపారు.భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే మన దేశంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పట్ల దేశ నలుమూలల నుంచి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మన దేశ భవిష్యత్ కోసం మన నినాదమని అన్నారు. మండల స్థాయి,గ్రామ స్థాయి,డివిజన్ లలో మనమంతా ఒక్కటే రాజ్యాంగం మన హక్కుల పరిరక్షణకు కొరకు నిలువుటద్దమని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన పర్యటిస్తూ రాజ్యంగా విలువలని కాపాడేలా ప్రజలను మరింత చైతన్యవంతులని చేయాలని పిలుపునిచ్చారు. నూతన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నారని వారి ఆదర్శాలను,ఆదేశాలను పాటిస్తూ పార్టీ పరంగా పిలుపునిచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ద్వంద విధానాలపై ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ వీడియోని ఈ సందర్భంగా తిలకించారు.సమావేశ అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ జిల్లాల మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.








**వర్ధన్నపేట ప్రతినిధి,మార్చి 23,తరంగాలు:** మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని, తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎంపీ ఆకాంక్షించారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి,ఎమ్మార్వోలు విజయ్ సాగర్,వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి కొండా సురేఖ పై అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



**హనుమకొండ ప్రతినిధి, 23మార్చి, తరంగాలు:** కమిషన్లు కాంట్రాక్టులతో తన అనుచరులకు 113 కోట్ల పనులు ఇప్పించుకున్నారంటూ మంత్రి కొండా సురేఖ పై వస్తున్న అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.బిసి వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖ పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గంలో ఒక బీసీ మహిళ నేత మంత్రిగా ఉండడం ఓర్వ లేక కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.మరోసారి కొండ సురేఖపై అణిచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడికి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి,23మార్చి,తరంగాలు:** ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట్ల వెంకన్నకు ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధితో స్టంట్ వేయగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ కి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.పరామర్శించిన వారిలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు,మాజీ వార్డ్ సభ్యులు నేరెళ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

# నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ ఎగ్ కార్ట్స్ పథకం

**-నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నది మా సంకల్పం**

**-నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**








**వరంగల్ ప్రతినిధి,23మార్చి, తరంగాలు:** నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయినా ఎగ్ కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్,బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు.ఆదివారం వరంగల్ ఓ సిటీ లో ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమంలో నెక్ వరంగల్ జోనల్ చైర్మన్,బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి ఎగ్ కార్ట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు.అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశం డ్రీమ్ ప్రాజెక్ట్ అయినా ఎగ్ కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ కోడిగుడ్ల వినియోగం పెంచడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని సూచించారు.నెక్ కో డాక్టర్ అన్నమలై ఎజిల్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం చైర్ పర్సన్ ను ఒప్పించి వరంగల్ నిరుద్యోగ యువతకు ఈ ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రదీప్ రావు ఆశయాలకు అనుగుణంగా మీరు వీటిని సద్వినియోగం చేసి మీరు మరొకరికి మార్గదర్శకంగా మారి ఈ ఎగ్ కార్ట్స్ పథకం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా,నెక్ ద్వారా ఎగ్ రూరల్ మార్కెటింగ్ కొత్తగూడెం జిల్లాలో అలాగే దాన్ని దేశవ్యాప్తం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు,పౌల్ట్రీ రైతులు రామారావు,రాంప్రసాద్, రామచంద్ర రావు,శ్రీనివాస్ రెడ్డి,నెక్ హైదరాబాద్ విజయ్ కుమార్,రాజీవ్,నెక్ వరంగల్ జోన్ మార్కెట్ సర్వైవర్ వినయ్ పటేల్,బీజేపీ లీడర్ గైనేని రాజన్, ఇతర కోళ్ల రైతులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి పిఏసీఎస్ చైర్మన్ పరామర్శ,ఆర్థిక సహాయం





**-రూ. 4వేలు ఆర్థిక సాయం అందజేసిన పిఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**

**వర్ధన్నపేట ప్రతినిధి,23మార్చి, తరంగాలు:** ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట పిఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చల స్వామి ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పోస్టు మార్టం అనంతరం ఆదివారం మృతుడి స్వగృహాణికి మృతదేహాన్ని తీసుకురాగా భౌతిక దేహం పై పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు రూ. 4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట గ్రామ ప్రముఖులు బచ్చల వీరన్న,స్వామి,దేవేందర్, పొన్నం స్వామి, గ్రామ ప్రజలు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**ఐనవోలు,23మార్చి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.ఆదివారం ఐనవోలు మండల కేంద్రానికి చెందిన నలుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో మంజూరు అయిన (1,40,000) ఒక లక్ష నలభై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు మార్నేని రవీందర్ రావు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్,మండల,గ్రామ శాఖ నాయకులు సునీల్, సమ్మయ్య,కుమారస్వామి,సంపత్ రెడ్డి,రహీం పాషా, రమేష్, సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ డిమాండ్**




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ సమావేశం వరంగల్ లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన జరిగింది.80 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం కార్యదర్శి నివేదికను,జిల్లా ఆర్థిక కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టగా,సుధీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు తమ సందేశంలో “ ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పెన్షనర్ల సమస్యలను సత్వరమే ప్రకటించాలని,ఆర్థిక పరిస్థితి ని బూచి గా చూపి నిరాకరిస్తే ఉద్యమం ద్వారా సాధించుకోవడానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని “ పిలుపు నిచ్చారు.అవసరమైతే ప్రస్తుతమున్న మంత్రి వర్గం,శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ కార్పొరేషన్ల కమిటీలు స్వచ్ఛందంగా తమ వేతనాల ను ఒక సంవత్సరం పాటు తీసుకోకుండా సహకరించాలని కోరారు. మార్చి 2024 నుండి ఇప్పటివరకు రిటైర్ అవుతున్న వారికి రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆ ప్రయోజనాలు అందించి ఆదుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డి ఆర్/ డి ఎ లను బకాయిల తో మంజూరు చేయాలని,పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని జూలై 2023 నుండి ఆర్థిక లాభం తో వర్తింప చేయాలని కోరారు.మీరు మ్యానిఫెస్టోలో ప్రకటించిన డిమాండ్ లనే మేము కోరుతున్నామని,అంతకు మించి ఏమీ కోరాట్లేదని గుర్తు చేశారు.వేదిక పైన వున్న జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ వీరయ్య,యన్ సదానందం,యన్ రవీందర్ లు మాట్లాడుతూ “ పెన్షనరి ప్రయోజనాలు 10 నుండి 20 శాతం వరకు తీసుకొని కొందరికి విడుదల చేస్తున్నట్లు తెలుస్తున్నదని, అది వాస్తవమైతే న్యాయ పోరాటానికి కూడా వెనుకాడ మని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జి నరసింహా రాములు సమావేశకర్త గా వ్యవహరించగా,కలవచెర్ల హనుమంత రావు తీర్మానాలు ప్రవేశపెట్టగా,చర్చలలో రవీందర్, మేడిశెట్టి సుధాకర్,కె కుమారస్వామి,ఎ భిక్షపతి,జ్యోతి రమణి,ఎ వనజ,కె సుధాకర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు చ్కెన్‌స్నాచర్లతో పాటు ఒక దొంగను అరెస్టు చేసిన పోలీసులు






**హనుమకొండ ప్రతినిధి,23మార్చి,తరంగాలు:** మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చ్కెన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేసారు.ఈ మూడు సంఘటనల్లో పోలీసులు సుమారు 4లక్షల 90వేల రూపాయల విలువగల, 77.750గ్రాముల బంగారంతో పాటు ఎనిమిది లక్షల పది వేల నగదు,ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం,రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టులకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లండించారు.

**హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చ్కెన్ స్నాచింగ్ కేసు వివరాలు**

ఈ కేసు సంబందించి పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు వరంగల్ కోట చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చ్కెన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు.ఎ ఇందులో భాగంగా ఈ నెల 11వ తారీకున హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెలుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తులాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సిసిఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు ఆదివారం ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు.ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు,మట్టెవాడ,ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చ్కెన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు.నిందితుడి నుండి సిసిఎస్ పోలీసులు సుమారు 4లక్షల 75వేల రూపాయల విలువ గల బంగారం,పది వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం,ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చ్కెన్ స్నాచింగ్ కేసు వివరాలు**

ఈ కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తాళ్ళపల్లి సంపత్ కుమార్(39), ఐనవోలు, ప్రస్తుతం గోకుల్‌నగర్‌లో నివాసం, హనుమకొండకు చెందినవాడు కాగా మరో నిందితడు చుక్క మురళీ(26),నడికుడ గ్రామం, హన్మకొండకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు.నిందితుల్లో ఒకడ్కెన సంపత్‌కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, వచ్చిన డబ్బులతో బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ కాసి డబ్బులు నష్టపోయి ఆటో రుణానికి సంబంధించి నెలసరి వాయిదాలు కట్టకపోవడం సులభంగా డబ్బు సంపాదించాలను కున్నాడు.ఈ కేసులోని మరో నిందితుడు ఇచ్చిన సలహా మేరకు ఈ ఇద్దరు నిందితులు నిన్నటి రోజున కిరాణ షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ సదరు కిరణాం షాపు యజమానురాలి మెడలోని రోల్డ్‌గోల్డ్ గొలుసును లాక్కోని అక్కడి నుండి ఆటోలో పారిపోయారు.ఈ ఘటనపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ఇరువై నాలుగు గంటలోపే నిందితులను ఆదివారం ఉదయం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గోలుసుకున్న సూమారు 15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో,ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో జరిగిన చోరీకి సంబంధించి వివరాలు**

పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కార్తీక్ (35), కర్నాటక రాష్ట్రం, ప్రస్తుతం వనస్థలి పురం నివాసం వుంటున్నాడు. నిందితుడు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌కు హెూటళ్ళ వ్యాపారం నిర్వహించే చెందిన స్వాతి కిరణ్ వద్ద కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.నిండితుడు జల్సాలకు అలవాటు పడ్డాడు.సులభంగా సంపాదించాలనుకున్న నిందితడు అవకాశం కోసం ఎదురు చూసాడు ఇంతలో కారు యాజమాని తన వ్యాపార భాగస్వామి గూడమల్ల వినయ్‌కుమార్ కలిసి కారులో ఈ నెల 18వ తేదిన కాజీపేటకు చేరుకోని ఇక్కడే హెూటల్ వ్యాపారం లావాదేవీల సంబంధించి 8లక్షల డబ్బు బ్యాగును తీసుకున్న బాధితుడు వినయ్‌కుమార్ డబ్బు బ్యాగును తాను ప్రయాణిస్తున్న కారులో వెనుక భాగంలో భద్రపర్చాడు.సూమారు రాత్రి 9గంటలకు భీమారంలో ఒక హెూటల్ రూంలో సేదతీరిన వ్యాపారస్తులు నిందితుడ్కెన కారు డ్రైవర్ భోజనానికి వెలుతున్నట్లు వెళ్ళి కారులో వ్యాపారస్తులు భద్రపర్చిన ఎనిమిది లక్షల రూపాయల బ్యాగ్‌ను దొంగలించి అక్కడి నుండి పారిపోయినాడు.ఈ సంఘటనపై వ్యాపాస్తులు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కేయూసి ఇన్స్ స్పెక్టర్ రవికుమార్. టెక్నాలజీని వినియోగించుకోని ఆదివారం ఉదయం హైదరాబాద్ వనస్థలిపురంలో నిందితుడుని అరెస్టు చేసిన అతని వద్ద వున్న 8లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.పై మూడు సంఘటనల్లో నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి జనార్ధన్,సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,ఏసిపిలు మధుసూదన్,దేవేందర్ రెడ్డి,నందిరాంనాయక్, తిరమల్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ,సతీష్,రవికుమార్,సుధాకర్ రెడ్డి ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు సిసిఎస్,టాస్క్‌ఫోర్స్, హన్మకొండ,మట్వాడా,కాజీపేట పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు,ఇతర సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో

# ఉద్యమాలు ఉధృతం చేద్దాం

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు**

**కె.యు. లో కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి**




**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**

భారత జాతీయోద్యమ విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి,యువత కుల,మత,దోపిడీ,ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా,విద్య, ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు ఉధృతం చేద్దామని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు పిలుపునిచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు మరియు కె.యు. గర్ల్స్ హాస్టల్స్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళి అర్పించి 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ అతి చిన్న వయసులో,నునూగు మీసాల నవయవ్వనంలో భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబానికి అర్పించి షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మోడీ ప్రభుత్వం భారత జాతీయోద్యమంలో ప్రాణాలర్పించిన జాతీయోద్యమ విప్లవ వీరుల జీవిత చరిత్ర ను పాఠ్యాంశాలలో నుంచి తొలగిస్తూ భవిష్యత్ తరాలకు వారి పోరాట సాహసాలు,స్ఫూర్తి,చేసిన త్యాగాలు తెలియకుండా కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదన్నారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ పాలకులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే,నేడు మోడీ ప్రభుత్వ అండదండలతో ఆదాని,అంబానీ లాంటి పెట్టుబడిదారులు, అనేక బహుళ జాతి కంపెనీలు దేశ సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి విద్యార్థి,యువత భారత జాతీయ ఉద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి సమానత్వ సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి. కావ్య,ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్,వంశీ,సహాయ కార్యదర్శులు, యాదగిరి, చందన,కోశాధికారి సంగీత,యూనివర్సిటీ నాయకులు చారి, పెరియార్, మల్లేష్, శ్రీజ, నరేష్, సాధన,మనోజ్,నవీన్,అంజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం

**-పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు పాలాభిషేకం.**

**-మాదిగ అమర వీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 23 తరంగాలు:** ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి.రమేష్ మాదిగ విస్సంపల్లి గ్రామం ఎమ్మార్పీఎస్ గ్రామ ప్రెసిడెంట్ కంచనపల్లి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని శాగంటి రమేష్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేసుకొని టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ గారు ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలోకంచనపల్లి విద్యాసాగర్ మాదిగ, కంచనపెల్లి బాబు మాదిగ, ధర్మారపు ఉపేందర్ మాదిగ,శాగంటి నర్సయ్య మాదిగ,శాగంటి శ్రీను మాదిగ,విస్సంపల్లి. బాబు మాదిగ,ధర్మారపు దిలీప్ కుమార్,ధర్మారపు వెంకటేష్ ,శాగంటి. చంద్రయ్య శాగంటి. అశోక్ మాదిగశాగంటి. బక్కయ్యశాగంటి. ఎల్లయ్య మాదిగ శాగంటి మల్లయ్య మాదిగ పుల్లూరి బాలకృష్ణ మాదిగ కొండ్ర బాలకృష్ణ మాదిగ కొమ్ము.మధు మాదిగ గద్దల. శశి మాదిగహెచ్చు సతీష్ మాదిగ పత్తే పురపు వెంకన్న మాదిగకొండ్ర రాములు మాదిగమిట్టగడుపుల వీరస్వామి మాధరపు సతీష్ మాదిగ పుల్లురి వెంకన్న మాదిగ మీసాల నరసయ్య మాదిగ వంగూరి భాస్కర్ మాదిగ వడ్లకొండ.నాగయ్య మాదిగ శాగంటి. సాయమ్మ ధర్మారపు ఉపేంద్ర మాదారపు శైలజ సంధ్యతదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థి,యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి**

**ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి**



**పరకాల,23మార్చి,తరంగాలు:** నేటి తరం విద్యార్థి,యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలో ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి మాట్లాడుతూ దేశం కోసం విద్యార్థి దశలోనే పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. సామాజిక సేవలు చేసిన మహాత్మా జ్యోతీ రావు పూలే,సావిత్రి బాయి పూలే,అంబెడ్కర్,చాకలి అయిలమ్మ లాంటి వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పోయారని అన్నాను.గొప్ప మహానుభావుల స్ఫూర్తితో నేటి విద్యార్థి,యువత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య,శనిగరపు శ్రీనివాస్,మేరుగు చంద్రమౌళి,చరణ్,అభిలాష్, శ్రీకాంత్,రాజవీరు,అశోక్,అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463




# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ












**-సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**-కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది**

**-దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కావ్య,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి,23మార్చి,తరంగాలు:**
మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు,జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు.రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు.చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి,టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, తహసీల్దార్లు విజయ్ సాగర్,వెంకటస్వామి మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు బాయ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్,భాస్కర్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మహ్మద్ అఫ్సర్, అధికారులు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.